# ధర్మాంగద

—: తారాగణం :—

| | | |
|---|---|---|
| కృష్ణవేణి | ... | త్రిలోక సుందరి |
| ఋష్యేంద్రమణి | ... | రాణీఅర్మిలి |
| హేమలతమ్మరావు | ... | రాణీయశోధర |
| సూర్యకాంతం | ... | మూగపిల్ల |
| సత్యవతి | ... | మంజరి |
| డా. సుబ్బారావు | ... | ధర్మాంగదుడు |
| ఆరణి సత్యనారాయణ | .... | రత్నాంగదుడు |
| లింగమూర్తి | ... | రాజగురువు |
| రాళ్లబండి | ... | మంత్రిసాగరుడు |
| సదాశివరావు | ... | సాధు |

ఛాయ : శబ్దం : కళ : నృత్యం

కొట్నిస్ : వాల్కే : శర్మ : ఈశ్వరలాల్

సూర్యనారాయణ — వెంపటి

కవి : సంగీతం : ఎడిటింగు

తాపీ : పెంచలయ్య : రాజన్

**డైరెక్టరు H. V. బాబు**

**స్టూడియో : శోభనాచల**

— చంద్రిమా రిలీజ్ —

SYNOPSIS OF

# DHARMANGADA

★

A poor girl of teens proved the world how great her faith towards her husband was and achieved her desire fulfilled.

King Dharmangada ruler of Kashmir, had his wife named Arimileedevi. She remained childless. Poor King did many charities to the subjects and worships to Gods. But he could not have a child to inherit him to his throne. Having disgusted with God Siva, the beloved God of his dynasty abused him while his Queen Armileedevi was conceived to the effect she gave birth to a Snake. Sagara, the Minister of Dharmangada proclaimed that the King had a son, in order to safeguard the Kingdom from chaos. Armileedevi treated the snake and brought up the snake prince with motherly affection. She longed to marry her son. Dharmangada too concurred with her request. He sent Brahmins to search for a beautiful bride for his son.

There was a King Ratnangada ruling Manipura. He had a beautiful daughter renowned for her beauty that spread to the nook and cornor of the world. The Kashmir Brahmins heard this renown, reacheded Manipura and offered Trilokasundari to be their Queen. Ratnangada sent his Rajaguru, who took an oath to ruin Trilokasundari for her refusal to his wicked and cruel request, went to Kashmir to select the match. Having reached Kashmir, he knew the secrecy of Naga-prince, selected him as a suitable husband of Trilokasundari

Marriage was celeberated, but poor brid efound her husband in the shape of a snake. She took the permission of her husband's parents, and left with the snake to turn it into human being. Having visited many holy places through troubles and struggles she took the advice of Maharishies. She had a bath along with her husband in Brahmagundam. She found her snake husband turned into human being by her side. They both reached the kingdom by a plane sent by God's Blessed by God Paramasiva, gave rejoicement to one and all.

★

# * ధర్మాంగద *

## కథాసంగ్రహము

కాశ్మీరదేశపురాజు ధర్మాంగదుడు సంతానముకొరకు అనేక పుణ్యకార్యాలు చేసి విఫలుడై యిష్టదైవమయిన శివుని నిందిస్తాడు. దాని ఫలితంగా గర్భవతియైన రాణి అర్మిలీదేవి నాగుపామును ప్రసవిస్తుంది ఈ విషయం ప్రజలకు తెలిస్తే అరాచకం ప్రబలుతుండని మంత్రి సాగరుడు రాజుగారికి పుత్రసంతానం కలిగినట్లుగా ప్రకటిస్తాడు. నాగకుమారుని సహజ వాత్సల్యంతో రాణి అర్మిలి పెంచుకుంటుంది. యుక్తవయస్సు రాగానే రాణి కుమారునికి వివాహం చేయాలని పట్టుబట్టి రాజును ఒప్పించుతుంది. తగిన వధువుకొరకు రాజు బ్రాహ్మణులను దేశంమీదికి పంపుతాడు.

మణిపురరాజు రత్నాంగధునికి కుమార్తెయైన త్రిలోకసుందరి గుణగణాదులను విని కాశ్మీర బ్రాహ్మణులు మణిపురం చేరుతారు.

మణిపురంలో రాజకుమారికకు విద్యాబుద్ధులు నేర్పటానికి వినియోగింపబడిన రాజగురువు రాజకుమారి సౌందర్యానికి భ్రమసి తన నీచపు కోరిక నామెకు వెల్లడించి తిరస్కరింపబడతాడు. దానిమీద కోపంతో ఆమె నెట్లయినా పొందటానికి ప్రతిన బూనుతాడు.

కాశ్మీర బ్రాహ్మణుల వలన విషయమంతా విని రత్నాంగదుడు రాజగురువును కాశ్మీరంపోయి స్వయంగా రాకుమారునిచూచి వివాహం నిశ్చయపరచమని వినియోగిస్తాడు.

రాజగురువు కాశ్మీరంచేరిన తర్వాత మంత్రి సాగరుడు రాకుమారుని రహస్యం తెలిపి అతడి సహాయ మర్థిస్తాడు. రాకుమారికపైన కక్ష సాధింపదలచిన రాజగురువు వరుడు నాగుపామన్న సంగతి తెలిసికూడా వివాహానికి నిశ్చయపరుస్తాడు.

వివాహ మయిన తర్వాత రాకుమారికి తన భర్త నాగుపామని తెలిసి అత్తమామల అనుజ్ఞ తీసికొని తన భర్తకు మానవరూపం ప్రాప్తించటానికిగాను పుణ్యక్షేత్రాలు సందర్శించటానికి బయలుదేరుతుంది. మార్గంలో అనేక కష్టాలుపడి మహర్షుల ఆదేశాను ప్రకారం బ్రహ్మగుండంలో నాగుపాముతో కూడ స్నానం చేస్తుంది. వెంటనే నాగుపాముకు మానవరూపం సిద్ధిస్తుంది. అంతట దేవతలు పంపిన విమానంమీద దంపతు లిరువురూ తల్లిదండ్రులవద్దకువచ్చి పరమ శివుని ఆశీర్వాదముపొంది అందరికీ సంతోషం కలిగిస్తారు. పాతివ్రత్య మహిమ కసాధ్యమైన దేమీలేదని త్రిలోకసుందరి కథ లోకానికి చాటుతుంది.

# స్వస్తిక్ ప్రొడక్షన్ వారి

## ప్రార్థన గీతము

భూప్ - దాద్రా - కైర్వా

పల్లవి జయహే - జయహే - జయహే
జయ జయ జయ జయహే
అనుపల్లవి స్వస్తిక సుందరరూపా
శుభమధురాలాపా ||జయహే||
చరణము పదనూపురముల - మంజులరవములు
తాళమానముల - క్రమను స్వరముల
వేదగానమై - విందొనరింపగ
మునిహృత్సరసిజముల విహరింతువు ||జయహే||

**యువరాణి**

నాగులచవితి - నాగపూజ

కేదార్ మిశ్ర - కైర్వా - దాద్రా - దీప్ చంద్

పల్లవి నాగరాజనమో - దయమాపూజచేకొనుమో
నాగలోకేశ భోగేశ శేషా ||నాగ||
అనుపల్లవి దేవకావవె భోగేశ్వరా
నీవెకదమాకు నాగేశ్వరా ||నాగ||
సాకి సకలావనీ
ఘనభారమూ, అవలీల భరించితివే
దాద్రా పుసుకపేరులతోనె - ముదమందు శివునకు
మణిహారమైతివే - నగసాగను జూపితివే ||నాగ||
సాకి యేయెడా విశ్రాంతియేగనలేకా
బహులోకవ్యాప్తియా హరికావా ?
దీప్ చంద్ సాటిలేదనజాలగా - ఒక హంసతూలికపాన్పుపై
లోకపాలన లీలలో - కడుమేలుగూర్చిన స్వామివే ||నాగ||

**చెలులు**

యువరాణికి మంగళ స్నానములు

భైరవి - కైర్వా

పల్లవి కుమారి స్నానపువేళా ?
తడవేలా నడవేలా రా ||కుమారి||
అనుపల్లవి సువర్ణపాత్రల వాసననీళ్లా
పోయగదేమది తేలా తేగదే
అమూల్యమావసనాలా
నానావిధ రత్నాలా, రా ||కుమారి||

చరణము ఇది ప్రవాళాలకోవా
ఆది నీలపుమేల్ తీవా
జత గూడుకనోలాడా
ముదమూరగ తేలాడా
మగువా కనవా వినవా ? రా ||సుమారి||

చెలులు

యువరాణికి స్వాగత గీతము భైరవి - త్రితాల్

పల్లవి స్వాగతమో యువరాణీ ||స్వాగత||
అనుపల్లవి పురభాగ్యదేవతా పౌరాళిమాతా
భాగ్యదేవతా మాతా ప్రపూతా ||స్వాగత||
చరణము మాపై నీదయజూపి
యెట నేనిగలలోప మవలీలబాపి
కావవే వేవేలు సౌఖ్యాలనూపి ||స్వాగత||

యువరాణి - రాణి

డ్యూయట్ భైరవిమిశ్ర - దాద్రా - కైర్వా

పల్లవి యెదురుచూచుటేనా ? నాధా
దరిశనభాగ్యము గనలేనా ||యెదురు||
అనుపల్లవి యేమనుదానా యెటుమనుదానా
యెన్ని దినాలిటు నే వేచెదుదానా? హానాధా ||యెదురు||
సాకి హా ? తనయా......
ఎంత తపించుచున్నదో నీకై నీసతి అకటా శేషూ ||ఎంత||
ఏమి సేయుదూ నిన్నెటుల జూపుదూ—
ఒక దారియ కేమో గనజాలని దేమో
అటు నోచగలేదా ఆపుణ్యమురాదా—
చరణము ఆహా హాహా హాహా - చకోరీ
ఆహా చకోరీ - ఆహా చకోరీ—
యెంత పుణ్యమును జేసిత్తో కోరీ
సంతసమంద చకోరీ......
కాంతు దర్శనము గాంచితివే
వింతగ కేరుచు విహరించెదవే
ఆహాహా - ఆహా చకోరీ
ఆహా - ఆహా............

యువరాణి (పద్యము) భైరవి

యెచట యేనాడు కని విని యెరుగనట్టి



ఘోరదుష్కార్యమును జేసినారుమీరు
అట్టి మిమ్ముల క్షమించనగునె అకటా
తరతరములంట............

రాణి (పద్యము) రాగమాలిక

సీస యముని హుంకృతిసైతమరికట్టి సావిత్రి
తన నాధుబ్రతికించుకొనగలేద
సూర్యోదయమునాపి సుమతీ మహాసాధ్వి
తన కుంకుమము నిల్పుకొనగలేద
తులసిదళములతోడ తులదూచి రుక్మిణి
తన భర్త మరల గైకొనగలేద
అత్రిమూర్తులను జోహాయి యంచనసూయ
తన శీలమును గాచికొనగలేద
గీతము ఇట్టి మహనీయకార్యమ్ములెన్నొ మున్ను
భారతీయాంగనలు చేసినారుకారె
ఇహపరాల పాతివ్రత్యమహిమ కహహా
తలపనెందైన నొక యసాధ్యమ్ము కలదే

రాణి - చెలులు దుర్గా - త్రితాల్

పల్లవి సకలభోగేశయీశా సచ్చిదానందయీశా మహేశా ||స||
కరుణరాదేలా నామీదయీశా కావవానన్ను యీశామహేశా ||స||
అనుపల్లవి దీనురాలి నామొర వినవేలా యీశా యీశా
నానుదులేడను శోకముబాపవె యీశా యీశా ||స||
చరణం గొప్పదైవమని నిన్నెగొలిచితిని యీశా యీశా
గొడ్డురాలనై బ్రతుకమందువా యీశా యీశా ||స||

రాణి ఫీల్‌మిశ్ర - త్రితాల్

సాకి దేవా ?...............
పల్లవి దీనురాలి మొరవినవా
సానుభూతిగనవా నాశేషుని ||దీ||
అనుపల్లవి నరుడో నాగమొ వరప్రసాదమూ
నాకితడేగద దేవా ?.........
బాలుని యాతనచూడగజాలను
బాధమాన్పలేవా......దేవా ||దీ||

పౌరులు

మాండుజిల్లా - త్రితాల్
రాజా మారాజా మారాజనిమ్మలపండా

మీ రెల్ల పల్లంగుండా మాకడుపు శెల్లనిండా
పల్లవి చూడా సంతోసామాయెగా నేడూ
యీడేరే మా కోర్కెలు ఆహా హహా హహా ||చూ||
అనుపల్లవి సామీ దయజూచి మమ్ము బ్రోచీనాడే
నోములపంటయైన పాపడే - (మా)
భూమికి యువరాజూ దొరా దొరా బిరానా ||చూ||
చరణము మారాజుకష్టాలూ తీరెగయీనాటికీ
యీరాజు పుట్టాడు రాముని వలె నేటికీ
మాదొర దేశమున మరిచింతలేదుగా
యీ వేడుకె కలగాలే మరీ మరీ యిలాగా ||చూ||

సా ధు వు

సారంగ్ మిశ్ర - త్రితాల్

సాకీ జయీభవా ? విజయీభవ ?
......జయీభవా ?.........
పల్లవి దీక్షాకంకణధారీ - విజయీభవా
విజయీభవా - విజయీభవా ||దీ||
అనుపల్లవి ధీరభావమును వీడకుమా
ద్విజయము నీదేనమ్మా...... ||దీ||
చరణము జయమో మరణమో రెండే కానీ
అన్యం బైనది శూన్యమెగా హే
దీక్షే కవచము - దీక్షే సాధన
దీక్షే సర్వమూ - దీక్షే......... ||దీ||
కార్యసిద్ధి చేకూరినదాకా - కష్టసుఖాలొక కంట నెజూడు
వెనుకంజన్నది నెనకినకలుగదు - అపజయమన్నది అసలే లేదు
దేవదుందుభులు మ్రోగునునీకై - కుసుమవర్షములు కురియునునీకై
ప్రతినోటను నీపేరేవినబడు - ప్రజలకునీవే మార్గదర్శివీ ||దీ||
జయీభవా - విజయీభవా...........

యు వ రా ణి

పహాడిమిశ్ర - త్రితాల్

సాకి నాఆశలే మటుమాయమాయే
యీ యాతనతో బ్రతికేమి ఫలమూ......
చరణము మానవులాదరి శేరనీరూ
దేవతలా మొరాలకింపరు
యీదార బాధలకే యీబ్రతుకా
నన్నే మృగమైన హరింపదే ||జీవి||



పల్లవి జీవితమే విషాదమా
యేతిబాధబోయినా ||జీవి||
అనుపల్లవి నావిధిడే విధి మారునో
భావిసౌఖ్యమేమిటో ||జీవి||

యు వ రా ణి

ఉత్తరదేశ యాత్రలు
రాగమాలిక

1. పల్లవి కావరే కావరే నాపతికి నిజరూపమియరే... ||కా||
సాకి ఓ భాగీరథీమాతా మహావిష్ణుపాదపంజాతా
2. అనుపల్లవి పాపములను పోదోలీ భువనజాలముల నేలీ
పావననామముగాంచిన భాగీరథిమాతా ||కా||
3. చరణము పాపజాలముబాపి నీభక్తురాలిని కావవా—నా
అపరాధముమాన్పజూడవ ఓ బ్రహ్మకపాలీ
ఆర్తిలోనిను వేడుదానా అనద నేగానా (హరహర
మహాదేవాదయనుగని ననుబ్రోవరావా ||కావరే||
4. నీపేరు నోరార పలికినను గానీ నీచరణపూజలను శేసినను గానీ
ఆపదలనెడబాపి ఆనందమునదేల్చి ఆదరించెడిస్థలము హరి
ద్వారమే శౌరి ||కావరే||
5. అతివబాధనెడబాపగా పుణ్యవతులు మీరుకారా
పతితపావనీ గంగాయమున సరస్వతీమతల్లీ... ...
అతిపాపిని నన్నాదరించినాపతికి రూపమియరా ||కావరే||
6. ఈశాపరమేశా కరుణామయహాసా
దీనులపాలిటిఆశా కాశీనగర నివాసా ||కావరే||
7. లోకపాలన హేజగన్నాథ
శోకాలన్నిటి బాపగరాదా............
8. పాపవిరామా పతితపావననామా
ఆపదలనుబాపీ నన్నాదరించవా రామా ||కావరే||

యు వ రా ణీ

ఉత్తరదేశ తీర్థయాత్రల
రాగమాలికలోనిది

9. సాకి యమునామాతా.........
రాధామానస సన్నుతచరితా.........
10. ఆప్తులెందరినో బ్రోచిన కృష్ణుని - నా
ఆర్తిదీర్చమునిదెల్పవె యమునా
11. కృష్ణ కృష్ణ పరిపాలితవేదా
సురముని పూజితపాదా......

నందనందన విలాసబృందా......
రాసకేళి పరిరంజిత రాధా
కృష్ణ కృష్ణ కృష్ణా - గోపాలబాల కృష్ణా
గోపాలబాలకృష్ణా......

**భజనపార్టీ** — పుండరీపురము

సారంగ్ మిశ్ర - కైర్వా

పల్లవి — ముదితరాధికామనోహరా
జై గోకుల విహారధీరా ||ముదిత||
అనుపల్లవి — పతితపావనా జనావనా
మురళీధర విలాసగానా
వరనందకిశోర సుధీరా
జై బృందావన సంచారా
జై రాధామానస చోరా

**నూనెగుడ్డలవాడు**

మలయమారుతము - తిశ్రగతి

సాకి — అహో............
పల్లవి — చూడరా నరుడా చూడరా.........
అనుపల్లవి — ఈశునిదయరా పరమేశుని దయయేరా
వేశము భయమేలరా...... ||చూడరా||
చరణము — ఏదీ యెటుజరుగునో యెవ్వడెరుగురా
పరమేశునిపై భారముంచి యాతనవిడరా ||చూ||
2. భానుకిరణ తేజమహో జగమునిండెరా
భగవానుకరుణ కాంతి అదే జగద్వ్యాపిరా
భీకరమౌ కాళరాత్రి తెల్లవారెరా
అతిభీషణోగ్రమౌ తుఫాను చల్లబారెరా
ఈశునిదయ నిజమురా
లేశము భయమేలరా......... ||చూడరా||

**యువరాణీ**

బాగేశ్రీమిశ్ర - త్రితాల్

సాకీ — ఆశా.............యిక లేదా.........
పల్లవి — ఆశా లేశములేదా......
జీవితమంతా చీకటికాదా......
ఆశాయే దారినిలేదా......... ||ఆశా||
అనుపల్లవి — యెవరిని వేడెద నే నిటపై
యేదెసగనినా శూన్యము దోచే



శోకభరితమీ జీవితమేలా
లోకమునాకే పగగానేలా ||ఆశా||
చరణము — జనులూ మునులూ చెప్పినవన్నీ
చేసి చేసి వేసారితిగానీ
గోరంతైనా ఫలితములేదే
యెండమావిగనియేగిన గతియా ||ఆశా||
ఆశా...... ఆశా...... నిరాశా......

**సాధువు** — ఘంటసాల (పద్యము) — కేదారగౌళరాగము

కలికిరో ? చావ నెంచదగు కాలము మించెనుసుమ్మ వేల్పువై తెలియవు
నీకుచేకురిన దివ్యమహామహిమంబు యింత నిశ్చలమగు భక్తితత్పరత
సర్వము త్యాగముజేసి దీక్షతో సలిపిన తీర్థయాత్రలు
ప్రశాంతతపస్సును రిత్తవోవునే

**రాజగురువు — శిష్యులు** — మాండు - దాద్రా - కైర్వా

పల్లవి — దేశదేశములకేగీ తెచ్చామండీ
ఘనమైన ఘోరసర్పాలా చూడగరండీ
పేరు పేరు వరుసలతో పెంచామండీ (బహు)
దయచేసిమీరుకూర్చొని చూచీపోండీ
అనుపల్లవి — సాటిలేని జాతిపాములండీ చక్కనిపడిగెలవండీ
హోరు హోరునా విషాలుగక్కే నాగుబాములండీ
నల్లనాగులూ - తెల్లనాగులు ధూమనాగులు మిన్నాగులు
జెర్రిపోతులూ - కొండచిలువలూ తాటిబరిగెలూ త్రాచుబాములు
రక్తపింజరులు పొడలపింజరులు రెండుతలలతో నుండ శిఖండలు
చిత్రవిచిత్రపు రంగురంగులా ఛెంగు ఛెంగని యెగిరేపాములు
కట్లపాములూ నూనెగట్టులూ పసిరికపాముల పసగనరండీ
పారిపోక కూర్చోండి - అయ్యా - పారిపోక కూర్చోండీ
నీటిపాములు బురదపాములు వానపాములివికావండీ
అహా...... .........
బుట్టనెత్తగనె బుస్సు బుస్సుమని - భుగభుగలాడె విషాలుగక్కు
అసలు సిసలైన అన్నిపాములా ఆటలు పాటలు చూడండి
మమ్మాదరించగరండీ - అయ్యా ఆదరించగరండీ
అమ్మా ఆదరించగరండీ......

**యువరాణి** — కామవర్ధని

ఇన్ని బాధలపాల్జేసి నన్ను ఉసురుపెట్టినదిచాలక
యింకనున్ చెడ్డజేయుతవిలి నావెంటనంటినావే
అడుగుముందిడ బండకై పడుదువచటే


*

యువరాణి          దక్షిణదేశ తీర్థయాత్రలు

రాగమాలిక - ఆదితాళము

పల్లవి    దుఃఖభాజనా ననుదయగనరా
ఓ దయాళులారా...    ఓ దయాళులారా......

అనుపల్లవి   సదామిమ్ము నామదిన్ భజించెద
ఇదేమి బాధకు తుదిలేదా - నె
మ్మది నాకికరాదా......
దయాళులారా......

యువరాణి బ్రహ్మగుణ్ణము    పద్యము    కన్నడ

కరుణ వినరయ్య సూర్యచంద్రాదులార
అష్టదిక్పాలులార దైవవర్యులార
కడకు నేనిందుమున్కలని డెదుదాన
కోరియున్నట్టి ఫలముచేకూరుగాక

సాధువు          రాగమాలిక - ఆదితాళం

సాకి    భళిరే.........

పల్లవి    ఆడజన్మమహిమా భళిరే వర్ణింపగవశమా ||ఆడ||

అనుపల్లవి   పుట్టినయింటికి మెట్టినయింటికి
కట్టునుకిరీతి తోరణాలవా ||ఆడ||

చరణము   పతిభక్తే ఒక మూత్మస్నానము
పతిభక్తే తన పరమరహస్యము
పతిభక్తే ఒక పరమనిదానము
పావనమొనర్చు ప్రపంచమంతా ||ఆడ||

2. యేడు యేడు పదునాల్గు తరాలను
తరింపజేయును మూడులోకముల
పాడును భారతగౌరవ గీతము
వేడుకజగములు విని కొనియాడగ ||ఆడ||
దన్యమహో - భవ్యమహో - సార్థకమహో

అందరుకలసి శివుని కీర్తింతురు        దేశమిశ్ర - దాద్రా

పల్లవి    జయమహో జయమహో జై చంద్రమౌళీ ||జై||

అనుపల్లవి   పాపదళనహేళీ - పాలితభువనాళీ
జై చంద్రమౌళీ ||జై||

చరణము   నీ లీలలు గనుగొనగా వీలగునా మాకుదేవ
మాలోకము చింతబాపి పాలించవే ఓ త్రిశూలి
జై చంద్రమౌళి ||జై||